వాస్తు శిల్పాలకు మూలాధారం.. ఆగమాలు

భూమికి ఆకాశం గొడుగు అయితే.. భూమ్మీద మనిషికి 'గృహం' గొడుగు లాంటిది. తొలినాళ్లల్లో వాతావరణ బాధల నుంచి రక్షణ, గృహ నిర్మాణం ముఖ్య ఉద్దేశం. కాలక్రమంలో... అది ముఖ్య అవసరంగా... అందమైన నిర్మాణంగా, శిల్పంగా రూపుదిద్దుకుంది. ఉపయోగితా ప్రధాన కళలకు, రసాత్మక కళలకు మధ్య వారధిగా పరిణమించింది వాస్తు శిల్పం. ప్రాచీన కాలంలో... భవన నిర్మాణ ప్రక్రియలో ప్రయోజన దృష్టి కన్నా... సౌందర్య దృష్టియే ఎక్కువగా ఉండేది. అయితే.. భవన నిర్మాణంలో ప్రయోజనం, సౌందర్యం.. రెండూ ముఖ్యమే!!

భారతదేశంలో ప్రాచీన గృహాల స్వరూపం... మన శిల్పాలలో చూడొచ్చు. వివిధ అంతస్తులు కలిగిన సౌధాలు.. వీటి కిటికీలు.. తోరణాలుగా... కొన్ని దీర్ఘ చతురస్రాకారంగా.. మరికొన్ని జాలకాలు, స్తంభాలు, చూశికలు మొదలైనవి కనిపిస్తాయి. క్రీ.పూ.3వ శతాబ్దం వరకూ.. భారతదేశంలో నిర్మాణ అవశేషాలు పెద్దగా కనిపించవు. అయితే, మౌర్య రాజుల కాలంలో ప్రాసాదాలు, రాజ భవనాలు న్నట్లు... చాణుక్యుని 'అర్థశాస్త్రం'... మెగస్తనీస్ 'ఇండికా' గ్రంథాలు వల్ల తెలుస్తోంది. మౌర్యుల ముఖ్య పట్టణం పాటలీపుత్రం నిర్మాణా నికి కలప ఉపయోగించినట్లు తెలుస్తుంది. కలప త్వరగా పాడవుతుం ది. అందువల్లే మనకు ఆనాటి భవన నిర్మాణ అవశేషాలు లభ్యం కావడం లేదు. 'మిలింద పన్హా' అనే బౌద్ధ గ్రంథం... మౌర్యుల కాలం నాటి నగర నిర్మాణ రూపు రేఖలను వర్ణించింది. ప్రాచీన కాలంలో.. నగరం చుట్టూ కోట.. కోటను ఆనుకొని అగడ్త ఉండేవి. నగరాన్ని దీర్ఘచతురస్రాకారంగా.. లేదా చతురస్రా కారంగా నిర్మించేవారు. నగ రానికి నాలుగు వైపులా నాలుగు ద్వారాలుండేవి. ఇటువంటి నిర్మాణ అవశేషాలు... ఉత్తర ప్రదేశ్‌లోని 'అహిచ్ఛత్ర' పురావస్తు తవ్వకాల్లో లభించాయి. ప్రాచీన నగరాలైన 'రాజగృహ' శ్రావస్తి, వారణాసి, కపి లవస్తు నగరాల రూపురేఖలను బౌద్ధ శిల్పాలలో మనం చూడొచ్చు. కాలక్రమేణా కొయ్య, మట్టి, ఇటుకలు, రాతి నిర్మాణాలు ఉపయోగిం చారు.

బౌద్ధ, జైన, హిందు.. సంప్రదాయ వాస్తు:

భారతీయ సంస్కృతి.. ఆధ్యాత్మిక విషయాలకు అధిక ప్రాధాన్యతని చ్చింది. ధర్మార్థ, కామ మోక్షాలనే 'పురుషార్థాలు' మూల సూత్రాలు గా... మానవ జీవితానికి పరమార్థం చూపుతుంది భారతీయ సంస్కృ తి. ఈ సంస్కృతిని స్ఫురింప చేసే విధంగా... భారతీయ కళారీతి



సహజ సిద్ధంగా పుట్టి.. తాత్విక జ్ఞానంతో.. మతబద్ధ చిహ్నాలకు ప్రాధాన్యతనిస్తుంది. పాశ్చాత్యులు బాహ్య సౌందర్యానికి ప్రాధాన్యత నిస్తే.. భారతీయులు ప్రకృతికి ప్రాముఖ్యతనిచ్చారు. ప్రకృతిని అతి సహజంగా చిత్రీకరించడం మన కళ ప్రత్యేకత. 'రోజర్ ఫ్రే'... 'కళ' ప్రాముఖ్యతను వివరిస్తూ.. 'కళ సహజ సిద్ధమైనదైతే, ఆ కళ చాలా విశిష్టతను సంతరించుకుంటుంది' అని పేర్కొన్నారు. భారతీయ కళ.. వాస్తు, శిల్ప, చిత్రలేఖన, సంగీత-సాహిత్య, నృత్య రూపాలకు ప్రాధా న్యతనిచ్చింది.ప్రాచీన భారతదేశ చరిత్రలో... బౌద్ధ, జైన, హిందూ మతాలు... శిల్పంలో 'చిహ్నాలకు' ప్రాముఖ్యతనిచ్చాయి. ఉదాహరణ కు హీనయాన బౌద్ధ కళలో.. బుద్ధుడి స్వరూపమే బోధి వృక్షం, ఏనుగు, సింహం, బుద్ధుడి పాదాలు, త్రి రత్నాలు మొదలైనవి. అలాగే వాస్తు రూపంలో.. 'స్థూపం' బుద్ధుడి ప్రతిరూపం. స్థూపాకారం గల 'వేదికా'.. అర్ధగోళాకారపు 'అండం'.. చతురస్రాకారపు 'హర్మిక'.. స్థూపానికి ఛత్రమూ, ద్వార తోరణాలు.. కంచె మీద శిల్పాలు చేరి స్థూపానికి నిండు రూపం తెచ్చాయి. స్థూపం చుట్టూ భక్తులు ప్రదక్షిణ చేయడానికి వాస్తు శిల్పం రాతి కంచెను పెంచితే.. ఆ కంచెపై బుద్ధుడి జాతక కథలు చిత్రించారు. కర్ర భవనాలను అనుకరించి, వాస్తు శిల్పం గుహాలయాల మీద చెక్కితే... వాటిపై శిల్పాలు చెక్కి అలంకరించారు. అందువల్ల ప్రారంభదశ బౌద్ధ వాస్తు నుంచి విజయనగర రాజుల కాలం వరకూ... వాస్తు-శిల్పాలు రెండూ పాలూనీళ్లలా కలసిపోయా యి. శిల్పాన్ని వాస్తు లేకుండా.. వాస్తుని శిల్పస్పర్శ లేకుండా.. చూడ టం సాధ్యంకాదు. అందుకే భారతీయుల వాస్తు శిల్పంను.. 'కళ'గా లాక్షణికులు గుర్తించారు.

వాస్తు శిల్పం:

వాస్తు శిల్పం అంటే... భవన నిర్మాణం. ఇది ఎక్కువగా కర్రతో తీర్చిది ద్దారు. కాలక్రమేణా వాస్తు శిల్ప ఫలకాలు, భవన, గుహాలయాలు, దేవాలయాలు నిర్మించారు. దేవాలయాలు, వివిధ నిర్మాణాలు, గుహా లయాలు, ముఖతల అలంకారాలు, స్తంభాలంకారాలు, బార్హుత, బుద్ధగయ, అమరావతి, నాసిక్, కన్హేరి, బేడ్సా, స్థూపాలు, చైత్య గుహా ల మీద జాతక కథా శిల్పాలు, సాంచీ స్థూప తోరణాలపై సమకాలీన దృశ్యాల్ని శిల్పులు చెక్కారు. పల్లవులు, పశ్చిమ చాళుక్యులు, గుప్త

రాజులు, కాకతీయులు, విజయనగర, పల్లవ-పాండ్య, చోళ రాజులు.. వివిధ కాలాలలో పలు వాస్తు నిర్మాణాలను రూపొందించారు. భారత దేశంలో వాస్తు శిల్పం నదిలా ప్రవ హించింది.

భారతీయ వాస్తు, ఆధారాలు:

భారతీయ సంప్రదాయం ప్రకారం... కళలు 64. బౌద్ధ, జైన, పురాణా, వాత్స్యాయన కామసూత్రాలు, 'శుక్రనీతి సారం'.. వంటి గ్రంథాలలో వాస్తు గురించి వివరించారు. శుక్రనీతి సారంలో 64 కళలు, బౌద్ధ వాఙ్మయం, 'లలిత విస్తర'ంలో 86 కళలని, జైన గ్రంథం 'ప్రబంధ కోశం'లో 72 కళలని తెలిపారు. భారతీయ ప్రాచీన వాఙ్మయం, వేదా లలో కర్ర స్థంభాలకు ఉపమిత్... దూలాలకు 'ప్రతిమిత్'.. దంతెలకు 'పరిమిత్'.. శబ్దాలున్నాయి. తైత్తరీయ బ్రాహ్మణంలో... 'గృహ వర్ణన' ఉంది. బ్రాహ్మణ గృహం మధ్యలో 'అగ్నిశాల'.. దాని పక్కన 'ఆవిర్భా నం'.. 'పత్నీ సదనం' మొదలైన గదులున్నట్లు తెలుపుతోంది. క్రీ.పూ. 2300 నాటి హరప్పా నాగరికత పురావస్తు తవ్వకాల్లో... అంద మైన మట్టి, కాంస్య ప్రతిమలు లభించాయి. భవన నిర్మాణంలో ఉప యోగించిన వస్తుసామగ్రి గృహాలు, భవనాల అవశేషాలు లభించా యి. హరప్పా-మొహంజొదారోల నాగరికత పట్టణ నాగరికతకు ఉదాహరణలు.

ఆగమములు.. వాస్తు శాస్త్రాలు:

వేద వాఙ్మయం అంతటి ప్రాచీన,ప్రామాణిక వాఙ్మయం.. ఆగమాలు. ఇవి శైవ-వైష్ణవ-శాక్తేయ ఆగమాలు.. మూడు విధాలు.ఆగమాలలో ఆలయ నిర్మాణం, దేవతామూర్తుల ప్రతిష్ఠ, వాస్తు శిల్ప విశేషాలున్నా యి. భారతీయ వాస్తు శిల్పాలకు ఆగమాలే మూలాధారాలు. ప్రతి ఆగ మంలో ఆలయ నిర్మాణం.. మూర్తి రచన.. గృహ నిర్మాణ వాస్తు.. పూజా శిల్ప విశేషాలున్నాయి.ఆగమాలలో ముఖ్యంగా.. కామికాగమ, అంశుమద్భేదాగమ, కారణాగమ 'సుప్రభేధాగమ', వైఖానశ ఆగమా లలో.. వాస్తు లక్షణాలు వివరించారు. ఇవికాక మయమత,మానసార, కాశ్యప శిల్ప, అగస్త్య, విశ్వకర్మ, విశ్వామిత్ర సంహిత, తంత్ర సముచ్ఛ యం, అభిలాషతార్థ చింతామణి, సమరాంగణ సూత్రధార, అపరా జిత, వాస్తు రత్నావళి, ప్రతిమాలక్షణ, రూపమండన, వాస్తుమండన, గార్గ్య, నారద-సంహితం వంటి అనేక గ్రంథాలు... సకల వాస్తు విషయాలను విశదపరుస్తున్నాయి.

శాశ్వత నిర్మాణాలైన.. దేవాలయాలు, మంటపాలు, రాజభవనా లు, సభాంగణములు, నాటకశాలలు... మొదలైన నిర్మాణాలను... 'హర్మ్యాది వాస్తు' అని అంటారు. శిఖరాలు, మంచాలు, శకటాలు, డోలికల గురించి చెప్పే వాస్తును... 'పర్యంకాది' వాస్తు అంటారు. దేవాలయం వాస్తు.. నాగర-ద్రావిడ-వేసర' అని మూడు రీతులున్నా యి. నిర్మాణ వస్తు భేదాలను అనుసరించి శుద్ధ, మిశ్రమ, సంకీర్ణాలని మూడు విధాలు. మాన, ప్రమాణ, భేదాలను బట్టి ఎనిమిది విధాలైన ఆలయాలను గురించి ఆగమాల్లో వివరించారు.ఏ నిర్మాణానికైనా 'తల విన్యాసం' (Ground Plan)అనుసరించి పై భాగాన్ని నిర్మిస్తారు. స్థూపాలు, చైత్య గృహాలు, విహారాలు, దేవాలయాలు, చతురస్రం, గుండ్రంగా, అర్ధవృత్తాలు కలిగి ఉంటాయి!!

బౌద్ధ వాస్తు నిర్మాణాలు:

బౌద్ధం మొదట ఉత్తరప్రదేశ్, బీహార్ ప్రాంతాలలో... క్రీ.పూ.3వ శతాబ్దంలో మౌర్య, అశోక చక్రవర్తుల కాలంలో విశేష ప్రాచుర్యం పొందింది. ఇదేకాలంలో ఆంధ్ర దేశానికి విస్తరించింది. అప్పటినుంచి క్రీ.శ.7వ శతాబ్దం వరకూ... భారతదేశంలో బౌద్ధ నిర్మాణాలు కొనసాగాయి.

ఆంధ్ర దేశంలో సుమారు 200 బౌద్ధ క్షేత్రాలను గుర్తించారు. అందులో అమరావతి, నాగార్జునకొండ, జగ్గయ్యపేట, భట్టిప్రోలు, ఘంటశాల, శాలిహుండం, రామ తీర్థం, శంకరం, బుద్ధన్న కొండలు, తొట్లకొండ, బావికొండ, కొండాపూర్, ఫణిగిరి, నేలకొండపల్లి, చందవరం, చినవేగి, పెదవేగి.. తదితర ప్రాంతాలలో బౌద్ధ వాస్తు నిర్మాణాలకు సంబంధించిన అవశేషాలు బయటపడ్డాయి.

బౌద్ధ స్థూపం, చైత్య గృహాలు, సంఘారామాల గురించి బౌద్ధ సాహిత్యం కూడా వివరిస్తుంది. బౌద్ధ జాతక కథలలో... నిర్మాణాల ప్రసక్తి ఉంది. బౌద్ధుల సాహిత్యాలను 'త్రిపిటకాలని' అంటారు. 'క్షుల్లవగ్గ', 'మహావగ్గ' గ్రంథాలలో వర్ణ చిత్రాల గురించి వివరణ ఉంది. 'వినయసుత్త' పిటకం... ఏడంతస్తుల భవనాలు, స్నాన గృహాలు గురించి వివరిస్తుంది. మహావంశ, 'మహాపరి బ్బానసుత్తం' బౌద్ధ వాస్తు గురించి తెలుపుతుంది!!